

# సూర్య

స్వేచ్ఛ దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం, 7 ఆగస్టు 2025

8 పేజీలు


## పారబోలా 9ఎఐ సంస్థకు రెండు జాతీయ అవార్డులు

– మంత్రి పార్థసారథిని అభినందించిన సిఎం చంద్రబాబు ..



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో రాష్ట్రంలో ముందు స్థానంలో నిలపాలన్న రాష్ట్ర,గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆశయానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్‌కు అనుగుణంగా సమాచార సాంకేతిక రంగంలో మొదటి అభివృద్ధి అడుగు పడింది.నూజివీడు ట్రిపుల్ ఐ,టీ,లో మంత్రి కొలుసు పార్థసారథి పట్టుదల, సహకారంతో 1సంవత్సరం క్రితం స్థాపించిన, అమెరికాకు చెందిన పారాబోల 9ఎఐ,స్టార్టప్ సంస్థకు హాకథాన్ పోటీలో రెండు నేషనల్ అవార్డులు పొందాయి. ఒకటి పోలీసు డిపార్ట్మెంట్ తరుపున, రెండు సివిల్ సప్లై తరుపున అవార్డ్స్ లభించాయని మంత్రి పార్థసారథి సిఎం నారా చంద్రబాబు నాయుడుకి తెలియజేయగా ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో నూజివీడు నియోజకవర్గాన్ని వ్యవసాయ, పారిశ్రామిక, సమాచార సాంకేతిక

- తరువాయి 2లో..



## ఘోరం,నేరం జరిగినప్పుడే హడావుడి !

**ముదినేపల్లి ఘటనతో కదలిన రవాణా, పోలీసు శాఖలు**

**స్కూల్,కళాశాల బస్సులపై 15 కేసులు నమోదు**

**నిరంతర పర్యవేక్షణ నిల్...?**

**ఏలూరు,సూర్యబ్యూరో :** జిల్లాలో ఎక్కడైనా, ఏదైనా ఘోరం జరిగినప్పుడే ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది, అన్ని పనులకు సహకారిగా ఉండే పోలీసు శాఖ హడావుడి చేయడం పరిపాటి అయింది. ఘోరం, నేరం, ప్రాణాపాయం, గాయాలు జరిగినప్పుడు మాత్రమే స్పందించడం, అంతవరకు ఎవరి శాఖల పనిలోవారు నిర్లిప్తంగా ఉండడం విధితమవుతోంది. తాజాగా ముదినేపల్లి మండలం చిగురుకోట –వడాలి రహదారిలో బుధవారం ఉదయం పాఠశాల విద్యార్థులతో వెళ్తున్న స్కూల్ బస్ పంట పొలాల్లో బోల్తా పడింది. బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.సుమారు 27 మంది

- తరువాయి 2లో..

## ఇళ్ల నిర్మాణాలు లక్ష్యాలు సాధించాలి

**- గృహ నిర్మాణ ప్రగతిపై జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఇళ్ల నిర్మాణ ప్రగతిలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి హౌసింగు అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేటు నుండి గృహ నిర్మాణ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో గృహ నిర్మాణ ప్రగతిపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గృహ నిర్మాణ విషయంలో రాష్ట్రంలో ఏలూరు జిల్లాను మూడవ స్థానం నుండి రెండవ స్థానానికి తీసుకువచ్చేందుకు మరింత కష్టపడి పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో నిడమర్రు, పెదవేగి, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, ఏలూరు రూరల్, భీమడోలు, ముసునూరు మండలాలలో ఇళ్ల ప్రగతిపై జిల్లా కలెక్టరు అసంతృప్తిని వ్యక్తం చేశారు. తదుపరి వచ్చేవారం నాటికి గృహ నిర్మాణ ప్రగతిపై వెనుకబడిన మండలాలు, ఇంజనీరింగు అసిస్టెంట్లతో సమీక్షించి ఏఈలు, ఇంజనీరింగు అసిస్టెంట్లపై చర్యలుతీసుకోవడం జరుగుతుం దని హెచ్చరించారు. గోడౌన్లలో నిల్వ ఉన్న గృహనిర్మాణ సామాగ్రిని లబ్ధిదారులకు త్వరితగతిన బట్వాడాచేయాలని జిల్లాకలెక్టరు ఆదేశించారు.గతంలో లబ్ధిదారులకు అడ్వాన్స్ రూపేనా మంజూరు చేసిన నగదుకు సంబంధించిన లబ్ధిదారులతో

- తరువాయి 2లో..

## పి-4 లక్ష్యసాధనకు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలి..

**ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పి4లో భాగంగా జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వశిష్టా సమావేశ మందిరం నందు బుధవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికంలేని సమాజాన్ని రూపొందించాలన్నదే పి4కార్యక్రమంప్రధాన ఉద్దేశమన్నారు. పేదలకు సేవ చేద్దామనే సదుద్దేశం ఉన్న స్థితిమంతులకు పి4 ఒక మంచి వేదికఅన్నారు. సమాజంలో 10శాతంగా ఉన్న ధన వంతులు, అట్టడుగుస్థాయిలో ఉన్న20శాతం మంది నిరుపేదలకు చేయూత నివ్వడమే పి4 లక్ష్యమన్నారు. జిల్లాలో ఇంతవరకు 65 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని వారి అవసరాల మేరకు మార్గదర్శకులు ఆర్థికంగా,నైపుణ్య పరంగా,ఉపాధికల్పన,వైద్య సహాయం ద్వారా ఆబంగారు కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు తమ వంతు సహాయం అందించాలని ఆయన కోరారు.మీ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వపు

- తరువాయి 2లో..

## నాటు తుపాకులు, పేలుడు పదార్థాలు స్వాధీనం

- ముగ్గురి అరెస్టు
- రిమాండ్‌కు తరలింపు





**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా పొలమూరు గ్రామంలోని ఆక్వా చెరువులపై జరిపిన ఆకస్మిక తనిఖీలలో అక్రమంగా వినియోగిస్తున్న నాటుతుపాకులు, పేలుడు మందుపదార్థాలను స్వాధీన పరచుకున్నట్టు పెనుమంట్ర పోలీసులు బుధవారం ఇక్కడ తెలిపారు.జిల్లాలోని చాలా ఆక్వా చెరువుల యజమానులు పక్షులను తరిమేయడానికి లైసెన్స్‌లేని తుపాకులను ఉపయోగిస్తున్నారని పోలీసులు గుర్తించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మిఆదేశాల మేరకు ఈ అక్రమాలను అరికట్టడానికి జిల్లావ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు.ఈ తనిఖీలలో భాగంగా,ఈనెల 5నమంగళవారం పెనుగొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పెనుమంట్ర ఎస్ఐ కె.స్వామి, సిబ్బంది పొలమూరు గ్రామంలోని ఆక్వా చెరువుల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో అక్రమంగా ఆయుధాలు,

- తరువాయి 2లో..

## నకిలీ మద్యం కేసులో ముగిసిన ముద్దాయిల పోలీస్ కస్టడీ

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** డైరెక్టర్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, మంగళగిరి ,పశ్చిమ గోదావరి జిల్లా డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాలు ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసులో ప్రధాన ముద్దాయిలైన హైద రాబాద్‌కి చెందిన జి.మల్లికార్జున రావు (ఎండి కృష్ణా ఫార్మా),చరణ్ జిత్ సింగ్ సేథీ (ఎం.డి నవ్య ఇన్ఫ్రా ,ఎనర్జీ సొల్యూషన్స్),రుత్తల శ్రీనివాస్ (ఎం.డి.రాజా ఇన్ఫ్రా,ఎనర్జీ సొల్యూషన్స్)లను పోలీస్ కస్టడీకి తీసుకుని వారి వద్దనుండి ముఖ్యమైన సమాచారాన్ని, నగదు బదిలీలను సేకరించి తదుపరి జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించారు.ఈ కస్టడీ విచారణలో అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ ,కెవిఎన్ ప్రభు కుమార్, ఇంచార్జి అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం శ్రీనివాస్‌రావు పాల్గొన్నారని, త్వరలోనే ఈ కేసు విచారణ పూర్తి చేసి చార్జీషీట్ వేస్తామని పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.



# పోలవరం ఎమ్మెల్యే తన నిజాయితీని నిరూపించుకోవాలి : సిపిఎం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** పోలవరం ఎమ్మెల్యే బాలరాజుపై వచ్చిన అవినీతి ఆరోపణల విషయంలో తన నిజాయితీని నిరూపించుకోవాలని కూటమి ప్రభుత్వం 100 కోట్ల అవినీతిని నిగ్గు తేల్చాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆ పార్టీ జిల్లాకార్యదర్శి ఏ.రవి మాట్లాడుతూ ఇటీవల కూటమి నాయకుల ఆడియో లీక్లో పోలవరం ఎమ్మెల్యే బాలరాజు 100 కోట్ల అవినీతికి పాల్పడినట్లుగా వచ్చిన ఆరోపణల విషయంలో జిల్లాలో తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుందని, ఇందులో నిజా నిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలవరం ఎమ్మెల్యే బాలరాజు తన నిజాయితీని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈఆరోపణలు చేసింది బాలరాజుకు వ్యతిరేకంగా ఉన్న పక్షం కాదని, ప్రత్యర్థిపార్టీ గానీ ఈఆరోపణలు చేయలేదని విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. ఈఆరోపణలు వెలుగులోకి వచ్చింది సాక్షాత్తు బాలరాజుకి మార్గ నిర్దేశం చేసే కరాటం రాంబాబు ,కూటమి ప్రభుత్వ ప్రధాన నాయకుడు దేవినేని ఉమాల మధ్య జరిగిన సంభాషణగా తెలుస్తుందన్నారు. పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అవినీతి చేసి ఉండకపోతే గట్టిగా నిలదీయాల్సింది కరాటం రాంబాబు ,దేవినేని ఉమాను తప్ప ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు ఆరోపణలు చేసిన వారిని వదిలివేసి పత్రికలపై, ప్రతిపక్ష రాజకీయపార్టీల పైన, ఆ పార్టీల నాయకుల పైన విరుచుకు పడడం సరికాదన్నారు.

## వైకల్యం - నివారణపై అవగాహన సదస్సు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం బుధవారం ఎ.ఆర్.డి.జి.కే. మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లక్ష్మివరపుపేట నందు 2016 దివ్యాంగుల హక్కుల చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ వి.క్రాంతికుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది మాట్లాడాతు వైకల్య నివారణ కొరకు ముందుగా తీసుకోవాల్సిన జాగర్తలు ,వైకల్యం ముందుగా గుర్తించడం, వైకల్యం వచ్చిన తర్వాత దానిని ఏ విదంగా ఎదురుకోవాలి అనే విషయాలను తెలుపుతూ దగ్గరి రక్త సంబంధీకులతో వివాహం (రక్త సంబంధ) జరపవద్దు అని ,అలాగే 18 సంవత్సరాల లోపు బాల్య వివాహాలు , గర్భధారణ వద్దు అని తెలియచేసారు. సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక హక్కులను కల్పించిందని,వాటిని తెలుసుకుని,సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు 08812 -249297,7386565469 నెంబర్కి సంప్రదించాలని కోరారు.

## మంచినీటినీ పనులు పరిశీలించిన ఎస్ఎంఆర్, ఇంజనీర్ సురేంద్ర



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు మంచినీటినీ అందించే కృష్ణా జలాల రా వాటర్ పంపింగ్ స్టేషన్ హెడ్ వాటర్ వర్క్స ను నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, మున్సిపల్ ఇంజనీర్ ఈ.సురేంద్రబాబు బుధవారం పరిశీలించారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని,అదే విధంగా వేసవికాలం సహితం రెండు పూటలు మంచినీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో ప్రజలకు అందించే మంచినీటి విషయంలో ఎప్పటికప్పుడే తగు చర్యలు తీసుకుంటున్నామని కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. గ్రీన్ సిటీ సమీపంలో ఉన్న కృష్ణ కాలువ నుండి రా వాటర్ పంపింగ్ చేసే స్టేషన్ను మున్సిపల్ ఎం ఈ సురేంద్రబాబు, ఎలక్ట్రికల్ డి ఈ నారాయణరావులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. అయితే గ్రీన్ సిటీలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి వాటర్ ఓవర్ ఫ్లో అయ్యే పైప్లైన్ డామేజ్ అయి వాటర్ ఉధృతంగా లీక్ అవుతుండడంతో ఆ పైప్ లైన్ మరమ్మతులు తక్షణమే చేయాలని ఆదేశించామన్నారు. పంపులు చెరువులో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు చుట్టూ జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించామని ఎస్ఎంఆర్ పెదబాబు తెలిపారు. వీరివెంట ఎలక్ట్రికల్ సూపర్వైజర్ పిలగల పవన్ ఉన్నారు.

## జాతీయ పతాకాన్ని ఇంటింటా ఎగురవేయడం దేశభక్తి ప్రదర్శనకు చిహ్నం

**- జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్**



**ఏలూరు,మేజర్న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 5 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మ ప్రసాద్ ర్యాలీని ప్రారంభించి, ప్రసంగించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అనేది కేవలం జెండా ఎగరవేసే కార్యక్రమం కాదు,దేశభక్తిని వ్యక్తీకరించే మహోత్సవం అని పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా మనం దేశాన్ని ప్రేమిస్తున్నామన్న సందేశం ప్రపంచానికి తెలియజేయడమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని గౌరవంగా ఎగురవేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు.

## ఘోరం,నేరం జరిగినప్పుడే హడావుడి !

మొదటిపేజి తరువాయి

వరకు విద్యార్థులు బస్సులో ఉన్నట్లు సమాచారం. పలువురికి స్వల్ప గాయాలు కాగా మిగిలిన వారు సురక్షితంగా బయటపడ్డారు. ఘటన స్థలానికి ముదినేపల్లి పోలీసులు చేరుకొని ప్రమాదానికి గల వివరాలు సేకరించారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన రవాణా శాఖ అధికారులు, సిబ్బంది, పోలీసులు జిల్లా వ్యాప్తంగా అప్రమత్తం చేశారు. పలుచోట్ల కాలేజీ,స్కూల్బస్సులపైతనిఖీలు హడావుడిగా ప్రారంభించారు. 15 బస్సులపై కేసులు నమోదు చేశారు. ముదినేపల్లి ఘటనలో విద్యార్థులకు ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అటు విద్యార్థులు, ఇటు వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం వేరుగా జరిగితే ఎంత నష్టం జరిగేదో ఊహించలేం. బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడం ఏమిటి? ఆ విద్యా సంస్థ ఏం చేస్తోంది? డ్రైవర్లు ఎలా నడుపుతున్నారు? బస్ కండిషన్ ఎలా ఉంది? కొంతమంది డ్రైవర్లు మద్యం సేవించి నడుపుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి కదా? నిరంతరం స్కూల్ కాలేజీ బస్సులపై తనిఖీలు చేయకుండా, వాటి కండిషన్, డ్రైవర్ల కండిషన్ లు చూడకుండా ఒక్కసారిగా జిల్లా వ్యాప్తంగా మెరుపు దాడులు చేసి, కేసులు నమోదు చేసి ఈ తతంగం పూర్తయింది అనిపించారు. కానీ స్కూల్ బస్సుల కోసం విద్యార్థుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాల గురించి అటు విద్యాశాఖ కూడా పట్టించుకోవడం లేదు. నిరంతరం తనిఖీలు చేయాల్సిన వారు చోద్యం చూస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ముదినేపల్లి స్వల్ప ఘటనతో కళ్ళు తెరచినట్టే నిత్యం జిల్లా వ్యాప్తంగా బస్సులపై తనిఖీలు నిర్వహించాలి. వాటి కండిషన్,డ్రైవర్ల పరిస్థితి చూడాలి. విద్యాసంస్థల యాజమాన్యాలతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలి. అప్పుడే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. విద్యార్థుల ప్రాణాలకు ముప్పు రాకుండా ఉంటుందని సంబంధిత శాఖలు గ్రహించాలి.

## పారబోలా 9ఎఐ సంస్థకు రెండు జాతీయ అవార్డులు

మొదటిపేజి తరువాయి

రంగాలలో రాష్ట్రంలో ముందు స్థానంలో ఉండేలా చూడాలని, అందుకు సహాయ, సహకారాలను తాను పూర్తిగా అందిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. ట్రిబుల్ ఐటిలో సమాచార సాంకేతిక రంగాలలో నైపుణ్యం కలిగిన యువత ఎంతోమంది ఉన్నారని, వారు స్టార్టప్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చేయూత అందించాలన్నారు. అదేవిధంగా నూజివీడు నియోజకవర్గంలో పీ4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసే దిశగా కృషి చేయాలనీ, మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలతో వారిని అనుసంధానం చేసి కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పథంలో పయనింపజేసేలా సీఎం చంద్రబాబునాయుడు మంత్రి పార్థసారథికి సూచించారు.

## ఇళ్ల నిర్మాణాలు లక్ష్యాలు సాధించాలి

మొదటిపేజి తరువాయి

మాట్లాడి స్టేజ్ అప్డేట్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సదరు మొత్తమును లబ్ధిదారులు నుండి రికవరీ కొరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో జిల్లా గృహ నిర్మాణ అధికారి జి.వి.వి.సత్యనారాయణ, ఇఇలు,డిఇలు,ఏఇలు పాల్గొన్నారు.

## పి-4 లక్ష్యసాధనకు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలి..

మొదటిపేజి తరువాయి

విద్యార్థులకు కూడా పి4పై అవగాహన కల్పించివారు మార్గదర్శకులుగా చేరి బంగారు కుటుంబాలను దత్తతతీసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. అదేవిధంగా మీపాఠశాలలో ఉపాధ్యాయులు కూడా స్వచ్ఛందంగా మార్గదర్శకులు కావచ్చు అన్నారు. విద్యకు దూరంగా ఉన్న పేద పిల్లలను ఏవిధంగా విద్యావంతులను చేయవచ్చు ఆలోచన చేసి జిల్లా యంత్రాంగానికి తెలియజేస్తే దానిని కార్యాచరణలో పెట్టడం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ కె.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పి4 ప్రభుత్వ ఆశయ సాధనకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని విద్యాసంస్థల యాజమాన్యాలు తెలిపారు. ఈ సమావేశంలో డిఇఓ ఇ.నారాయణ, సిపిఓ కె.శ్రీనివాసరావు, జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాటు తుపాకులు, పేలుడు పదార్థాలు స్వాధీనం

మొదటిపేజి తరువాయి

పేలుడు పదార్థాలు కలిగి ఉన్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని,వారిపై కేసు నమోదు చేశారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వివరాలను వెల్లడించారు. సోను రావు 50,జెర్రాంపురా గ్రామం, బికాస్ నగర్, జగదల్పూర్ జిల్లా,ఛత్తీస్గఢ్,సంతోష్ 20, కొండలి పారా గ్రామం,గరం, మధమమార్, దానోరా, నారాయణ్పూర్. జై సింగ్ 18, కొండలిపారా గ్రామం, గరం, మధమమార్, దానోరా, నారాయణ్పూర్ అని పేర్కొన్నారు. వీరి నుండి 5నాటు తుపాకులు,10 కేజీలు గన్పౌ పౌడర్,3 కేజీలు గోళీలు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన ముగ్గురిని రిమాండ్కు పంపినట్లు ఎస్ఐ కె.స్వామి, తెలిపారు.

## పేకాట శిబిరంపై దాడి : ఏడుగురి అరెస్టు

మొదటిపేజి తరువాయి

**లింగపాలెం,మేజర్న్యూస్ :** లింగపాలెం మండలం కలరాయన గూడెం గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో చింతలపూడి సిఐ క్రాంతి కుమార్ ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న బాబు,వారి సిబ్బంది పేకాట శిబిరంపై గురువారంరాత్రి దాడిచేశారు. ఈదాడిలో ఏడుగురిని అరెస్టు చేసివారి వద్ద నుండి 25,050రూపాయలు 52 పేక సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. అనంతరం వారిని ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్కు తరలించారు.

# పేదల ఆకాంక్షలకు చిరునామా సీఎం సహాయ నిధి

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు ఆరోగ్య పరంగా ఎదురవుతున్న అత్యవసర అవసరాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు.బుధవారం బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 15మంది లబ్ధిదారులకు రూ.1 లక్షల 27 వేల 485 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ పేదల ఆశల తీరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వం నడుపుతున్నారు. రాజకీయాలు కాదు ప్రజల పాలనే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం, ప్రతీ వ్యక్తికి చేయూతనందించడానికి నిబద్ధంగా ఉంది అని చెప్పారు.నియోజకవర్గ స్థాయిలో ఒక్కొక్కరి ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైనంతవరకూ సహాయాన్ని తీసుకురావడంలో అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గడిచిన మాసాల్లో అనేక మంది వృద్ధులు, కిడ్నీ, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్నవారికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా సాయం అందేలా చొరవ తీసుకున్నారు. ప్రభుత్వ సహాయ పథకాలు రాజకీయ రహితంగా,పూర్తిగామానవతా దృక్పథంతో అందించబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు వ్యక్తిగతంగా ఎమ్మెల్యే బాలరాజుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# స్మశాన స్థలం కేటాయించాలని ధర్నా




**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :**మండలంలోని సీతారాంపురం సౌత్ గ్రామంలో ఎస్టి కాలనీకి స్మశాన స్థలం కేటయించాలని మైదాన ప్రాంత గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కౌరు పెద్దిరాజు మాట్లాడుతూ ఎస్టి కాలనీకి స్మశాన స్థలం లేకపోవడం వల్ల ఎవరైనా చనిపోతే శవాన్ని ఖననం చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ ఏర్పడి 25 సంవత్సరాలు దాటిన కాలనీవాసులకు స్మశాన వాటిక సమస్య తీరలేదన్నారు. సమీపంలో ఉన్న స్మశాన వాటికలో ఎస్టీలు శవాన్ని పూడుస్తుంటే స్థానిక దళితపేట పెద్దలు తీవ్ర అభ్యంతరం పెడుతున్నారని అన్నారు. కాలనీ సంఘ పెద్ద యాటగిరి సంజీవరావు మాట్లాడుతూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ చాలా కాలంగా అధికారులు చుట్టూ తిరుగు తున్న ప్రయోజనం జరగలేదని అన్నారు. అధికారులు స్పందించి మా ఎస్టీ కాలనీకి స్మశాన స్థలం కేటాయించాలని కోరారు.

ధర్నా అనంతరం ఆర్డీఓ దాసి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సట్టేటి సుబ్రమణ్యం, చౌటూరి దావీదు, ఏనిగేటి చిన్న చెంచయ్య, మేకల ముత్యాలు, గంధం సూరిబాబు,సువార్తరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఆయుష్మాన్ భారత్ భవనం




**- సౌకర్యాలు కరువు ప్రైవేటు వైద్యుల వైపు చూపు**

**- పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు**

**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** ‘ పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తాం’ ఏ ప్రభుత్వం వచ్చినా చెప్పే మాట.కానీ ఆచరణ అమలుకు నోచుకోవడం లేదు.గత ప్రభుత్వం చేసినవి మేమెందుకు చేస్తామని ప్రజా ప్రతినిధులు చేతులు దులుపుకుంటున్నారా. చెప్పిన మాటలు ఇచ్చిన హామీలు ఏమవుతున్నాయంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్యాన్ని అందించేందుకు గత వైసిపి ప్రభుత్వం కొయ్యలగూడెం మండలం అంకాల గూడెం గ్రామంలో చేపట్టినటువంటి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ప్రారంభించారే తప్ప వైద్యం మాత్రం పాత భవనంలోనే అందిస్తున్నారు. పేరుకే ప్రారంభించిన కాంట్రాక్టర్ చేతుల్లోనే ఉన్న వెల్నెస్ సెంటర్స్. నూతన భవనాల చుట్టూ పరిసరాలు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న సెంటర్స్. అంకలగూడెం గ్రామంలో మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మొదలుపెట్టిన పనులు నేటికీ అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం దాటిన వాటిని పట్టించుకోకపోవడంతో భవనాలు పూర్తికాక మధ్యలో నిలిపివేయడంతో ప్రజాధనం వృధా అయిపోయి అసంపూర్తిగా మిగిలిందంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్నటువంటి భవనాలపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో రామాలయం వద్ద వున్న వెల్నెస్ సెంటర్ ద్వారా గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు ,వికలాంగులకు వృద్ధులకు అనేక రకాల అనారోగ్య సమస్యలతో వచ్చే వారికి నిలుచుటకు విశ్రాంతి తీసుకొనుటకు పాత భవనం వద్ద చోటు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్న బాధితులు. నూతన భవనం నిర్మించినచోట వాహనాల పార్కింగ్ , రెస్ట్ రూమ్ విశాలమైన ప్రదేశం ఉన్న చిన్న చిన్న సౌకర్యాలు లేక ప్లంబింగ్, విద్యుత్ సౌకర్యం లేకపోవడం. కబోర్డ్స్. వాటర్ ట్యాంక్ వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చెయ్యని కాంట్రాక్టర్. ఈ భవనం వినియోగంలోకి వస్తే పరిసర ప్రాంతాలైన, బోడుగూడెం,అంకాల గూడెం, బర్కిట్ నగరం, ఊట్ల గూడెం, చుట్టుప్రక్కల గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావించారు. దూర ప్రాంతాల ప్రజలకు ముందుగానే ప్రాథమిక చికిత్స అందించగలమని ధీమా వ్యక్తం చేస్తున్న సిబ్బంది. పాత భవనం శిథిలా వ్యవస్థకు చేరుకోవడంతో బీటలు వారి స్లాబ్‌పై నుంచి పెచ్చులు ఊడడంతో చికిత్సకి వచ్చే వారు భయందోళనకు గురిఅవుతున్నారని ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన భవనంలో నిలిచిపోయిన పనులను వెంటనే పునరుద్ధించేల చర్యలుతీసుకొని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## బార్ అసోసియేషన్‌కు నాలుగు పదవులు ఏకగ్రీవం

**కోశాధికారిగా పూరెల్ల శ్రీనివాస్**



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**ఈనెల 13వ తేదీన జరగబోయే నరసాపురం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 4పదవులకు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నల్లిమిల్లి జోసెఫ్ తెలిపారు.ఎన్నికల్లో పోటీ చేసేందుకు దాఖలు అయిన నామినేషన్ పత్రాలను బుధవారం ఆయన పరిశీలించారు.నామినేషన్ పత్రాలు అన్నీ సక్రమంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.బార్ అసోసియేషన్ కోశాధికారి గా పూరిళ్ళ శ్రీనివాస్, లైబ్రరీ కార్యదర్శి గా నారిన శ్రీనివాసరావు, మహిళా ప్రతినిధి గా గోపిరెడ్డి మణి, మహిళా కార్యవర్గ సభ్యురాలిగా ఓసూరి జ్యోతి మాంగల్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జోసెఫ్ తెలిపారు.నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవడానికి ఈ నెల 7 తేదీ సాయంత్రం 4 గంటల వరకు గడువు ఉందని ఆయన వివరించారు. అధ్యక్ష పదవికి గన్నాబత్తుల మత్స్య వల్లభరావు,బూసి విశ్వేశ్వర రావు, ఉపాధ్యక్ష పదవికి యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, ప్రధాన కార్యదర్శి పదవికి విన్నా సూర్యప్రకాష రావు, గోడి సత్యనారాయణ, రొక్కాల గ్లాడ్ స్టన్ కుమార్, జాయింట్ సెక్రటరీ పదవికి సోడదాసి శ్రీధర్, నక్కా ఆనంద్ బాబు, సాంస్కృతిక, క్రీడల కార్యదర్శి పదవికి సోడదాసి శ్రీధర్, రాయసం రాధారాణి, సీనియర్ కార్యవర్గ సభ్యులు పదవికి తంగెళ్ళ వెంకటేశ్వరరావు, దేవ రంజిత్ కుమార్,బోడపాటి నారాయణ స్వామి, కొల్లా బత్తుల చంద్రశేఖర్, రెండు సంవత్సరాల స్టాండింగ్ కార్యవర్గ సభ్యుల పదవికి కొప్పర్తి వెంకట కృష్ణమూర్తి, పులపర్తి హర్షవర్ధన్, గోరింకల వినోద్ కుమార్, కొల్లాటి ఆదినారాయణ,కంభాల స్వర్ణ పోటీ పడుతున్నారని జోసెఫ్ వెల్లడించారు.

## తల్లిపాల వారోత్సవాలలో కళాజాత



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** స్థానికబస్ స్టాండ్ ఆవరణలో తల్లిపాలు వారోత్సవాలులో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ పిఓ బి.ఊర్మిళ హాజరై మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాలు గురించి, ఆరోగ్యపరీక్షలు, పోషకహారం, ముర్రుపాలు, తల్లిపాలు ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత,పెరుగుదల గురించి వివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్బన్నరెడ్డి,సిహెచ్చే వర్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ,అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## వేముల దీవిలో సుపరి పాలన తొలి అడుగు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని వేములదీవి (ఈస్ట్ & వెస్ట్) గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం బుధవారం నిర్వహించారు.నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఈసందర్భంగా పలుచోట్ల జరిగిన సమావేశాల్లో రామరాజు మాట్లాడారు.నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో తిరుమాని తాతయ్య,వడ్డీ ముక్తేశ్వరావు, కౌరు సుబ్రమణ్యం,మైల జైరాం,మల్లాడి వీర వెంకట సత్యన్నారాయణ, మైల అమ్మాన్న, మైల లక్ష్మణ్ రావు, నాగిడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులు తనిఖీ చేసిన పోలీసులు






– 4 మండలాల ఎస్ఐలు,బ్రేక్ ఇన్స్పెక్టర్తో డిఎస్పి సమీక్ష

కైకలూరు,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ రూరల్ సీఐ రవికుమార్, కైకలూరు, కలిదిండి ముదినేపల్లి మండవల్లి, మండలాల ఎస్సైలు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ వారితో కలసి 4 మండలాలలో ఉన్న స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, పోలీసు,రవాణా శాఖ అధికారులతో కలిసి రహదారి ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై తనిఖీలు నిర్వహించినారు. రవాణా శాఖ అధికారులు ప్రతి ఒక్క స్కూల్ బస్సును క్షుణ్ణంగా పరిశీలించి వాటి ఫిట్నెస్సు,వాహనం కండిషన్, పరిశీలించారు. అలాగే స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లకు వారి డ్రైవింగ్ లైసెన్స్ పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడకండి ముందే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వేగం వద్దు ప్రాణం ముద్దు అన్న ఈ సందేశాన్ని ప్రతి ఒక్కరు గుండెల్లో పెట్టుకుని మీ ఇంటికి పెద్ద దిక్కు మీరే అనే విషయాన్ని గుర్తుంచుకుని బాధ్యతగా ప్రయాణించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనదని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి డి శ్రావణ్ కుమార్ కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి.రవికుమార్ కలిదిండి,మండవల్లి, కైకలూరు రూరల్,ముదినేపల్లి ఎస్ఐలు,వాహన తనిఖీ అధికారులు,రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత బస్సుతో కూటమి మరో ముందడుగు

### దేశం నేత నాయుడు



నర్సాపురం,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని మహిళలం దరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించి కూటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలు ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే అమలు చేయటం చారిత్రాత్మక విషయం అన్నారు. ఇచ్చిన హామీలు వైసీపీ ప్రభుత్వం ఏళ్ల తరబడి అమలు చేయలేక పోయిందని, వృద్ధులు, వితంతువులు తదితరులకు ఇచ్చే పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచేందుకు ఆ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందని అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4000 పెంచడంతోపాటు, ఎన్నికల ప్రక్రియలో ఉన్న మూడు నెలల గడువుకు సంబంధించిన 3000 కూడా ఒకేసారి అందించారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట రద్దు చేయడం రైతులకు ఎంతో ఉపశమనం కలిగించిందని, అనంతరం ఫ్రీ గ్యాస్ బండ్లు, తల్లికి వందనం, తదితర కీలకమైన పథకాలు శరవేగంగా అమలు జరపమన్నారు. బుధవారం ఆయన సూర్యప్రతినిధితో మాట్లాడారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మించిన వారు లేరని నాయుడు అన్నారు. ఒక్కొక్క పథకం అమలు జరుపుకుంటూ ఈనెల 15 నుండి మరో చారిత్రకమైన పథకానికి ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుందన్నారు. స్త్రీ శక్తి పేరుతో రాష్ట్రంలోని మహిళలందరూ ఉచితంగా ప్రభుత్వ బస్సుల్లో రాష్ట్రంలోని ఎక్కడకైనా వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలోని పేద మహిళలకు ఎంతో ఊరట కలుగుతుందని నాయుడు అన్నారు.

# ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడి దుర్మార్గం

### వైసీపీ ఎంబీసీ విభాగం
### రాష్ట్ర అధ్యక్షులు పెండ్ర వీరన్న



నరసాపురం,మేజర్‌న్యూస్:కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో, పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో బుధవారం పులివెందుల మండలం నల్లగొండువారిపల్లెలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డికి మద్దతుగా ప్రసారం చేస్తున్న శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాచగొల్ల రమేష్ యాదవ్ పై టీడీపీ గూండాలు మీద పడి ఎమ్మెల్సీ రమేష్ ని, వారితోపాటు ఉ న్న పలువురిపై దాడి చేయడాన్ని వైసీపీ ఎంబీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెండ్ర వీరన్న ఖండించారు. నర్సాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పెండ్ర వీరన్న మాట్లాడుతూ బిసి ఎమ్మెల్సీ అయిన రమేష్ యాదవ్‌పై దాడి చేయడం భారత రాజ్యాంగ విరుద్ధమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన విధానాన్ని పక్కనపెట్టి, రౌడీ రాజ్యాంగాన్ని అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని ఆయన అన్నారు. జడ్పిటిసి ఉపఎన్నిక జరుగుతున్న సందర్భంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఒక రాజ్యాంగబద్ధమైన శాసనమండలి సభ్యుడుగా పనిచేస్తున్న రమేష్ యాదవ్ బలహీన వర్గానికి సంబంధించిన నాయకుడు గావుంటే కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు అహంకారపూరితమైన భావజాలంతో ఆయనపై దాడి చేయించారని పెండ్ర వీరన్న ఆరోపించారు అధికారంలోకి రావడం కోసం అనేక రకాల అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక దాడులు చేయించడం,కేసులు పెట్టించడమే ప్రధాన ఏజెండాగా తీసుకున్న కూటమి ప్రభుత్వానికి, ప్రజలు రానున్న కాలంలో తగిన బుద్ధి చెప్తారని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా బలహీన వర్గానికి పెద్దపీట వేసి తగిన గుర్తింపుని కలిగించిన వ్యక్తిని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వంలో బలహీన వర్గాలకు గుర్తింపు లభించకపోగా, బలహీనవర్గాలపై దాడులు జరగటం అమానుషమని ఎంబీసీ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉచిత హామీ నెరవేర్చిన కూటమి ప్రభుత్వం



కైకలూరు,మేజర్‌న్యూస్ : కైకలూరు నియోజకవర్గంకు చెందిన రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వారికి 200 యూనిట్లు ఉచితహామీ ఎంతగానో ఉపయోగపడుతుందని, కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. ఈకార్య క్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కొత్తపల్లి విజయ్, మాటూరి పండు,పసలపూడి సత్యనారాయణ,కోడూరి నాగరాజు, మలువలస అచ్చారావు,నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సోదరులు ఎన్డీఏ కూటమికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాయిబ్రాహ్మణ సామాజికవర్గం నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి ఐటీశాఖమంత్రి లోకేష్‌కి పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ యాదవ్‌కి శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## గ్యాస్ లీకై ఎగిసిపడిన మంటలు



పాలకొల్లు,మేజర్‌న్యూస్: మండలంలో పూల పల్లి గ్రామంలో గంట సత్తిబాబు ఇంటిలో గ్యాస్ రెగ్యులేటర్ లీకై మంటలు ఎగిసిపడ్డాయి, గృహిణి స్వరాజ్యలక్ష్మి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు ఆమెను రక్షించారు. ఫైర్ సిబ్బందికి ఫోన్ చేసి చెప్పగా వారు మంటలను అదుపు చేశారు,

## చినమిల్లి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



నరసాపురం,మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల ఎన్ఎస్–ఎస్ జాతీయ సేవా పథకం, ఎన్.సి.సి.,లయన్స్ క్లబ్,రాయల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ వైఎన్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు 85వ జన్మదినాన్ని పురస్కరించు కొని కళాశాలలో రక్తదానశిబిరాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం జరిగిన ఈ శిబిరాన్ని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అందేరామ సతీష్ ప్రారంభించిమాట్లాడుతూ, 'కళాశాలను ఎంతో అభివృద్ధి పథంలో నడిపించిన డాక్టర్ చిన్నమిల్లి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని,ఈశిబిరాన్ని అందరూ కలిసి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానాన్ని చేయడం వారి సేవా దృక్పథకు అభినందనలని ' అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ,' డాక్టర్ గారికి 85 సంవత్సరాలు నిండిన శుభ సందర్భంగా 85 మంది విద్యార్థిని విద్యార్థులతో రక్తదానం ఇవ్వడం జరిగిందని,అందుకు వారిని అభినందిస్తున్నా నని' అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్వి రంగారావు,డీన్ ప్రొఫెసర్ గంధం శ్రీరామకృష్ణ, హెచ్ఆర్డి డైరెక్టర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్,బి.ఈ.డి. ప్రిన్సిపాల్ డా.శాంతి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ చింతా సోమేశ్వరి, ఎన్.సి.సి. లెఫ్టినెంట్ సునీత, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డి.చిట్టిబాబు,సెక్రటరీ ఆర్.భరణి, కోశాధికారి ఎస్ రమేష్, సీనియర్ లయన్ మెంబర్ రాజేంద్రప్రసాద్, రంగినీడి సుబ్బారావు,బాబురావు, ఆర్.కే.ఆర్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి





**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**పెదవేగి,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు, మహిళల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తూ అండగా ఉంటుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం , ఉచిత బస్సు ప్రయాణం ,ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమని" ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పెదవేగి మండల ంలోని కూచిపూడి,రామసింగవరం గ్రామాల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటిస్తూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలనను ప్రజలకు వివరిస్తూ స్వయంగా కరపత్రాలను అందజేశారు.అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి అవసరమైన వైద్య చికిత్సకు అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలను స్వయంగా పరిశీలిస్తూ సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించడంతోపాటు మహిళల ఆర్థిక సామాజిక ప్రగతికి వారి సంక్షేమానికి అన్ని విధాల అండగా నిలుస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే వారి అందరికీ కూడా తల్లికి వందనం పథకం అమలు చేయడం జరిగిందని,అదేవిధంగా ఈ నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కూడా ప్రభుత్వం అందిస్తుందని,మరోవైపు భర్తను కోల్పోయిన మహిళలకు స్పౌజ్ కేటగిరి పింఛన్లను కూడా సత్వరమే అందజేయడం జరిగిందని, ఈ విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ మహిళలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం ఆమోదించినందుకు కృతజ్ఞతలు



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఈ నెల 15 నుంచి ప్రారంభించాలని బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆమోదించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి,మాజీ మంత్రి పితాని సత్యనారాయణకి, మహిళలు తరఫున పెను మంట్ర మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు భూపతి రాజు రాధా దేవి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, పెన్షన్లు పెంపు, మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు, తల్లికి వందనం, రైతు భరోసా,

ఈ నెల 15 నుండి మహిళలందరికీ రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించడానికి ఉచిత బస్సు ప్రయాణం అవకాశం కల్పించినందుకు ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలందరూ తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటారని, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కూడా కృషి చేస్తామని పెనుమంట్ర మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు భూపతి రాజు రాధాదేవి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు.

# వివాదాలు లేని పాత్రికేయుడు సూరంపూడి






**– వెంకటరమణ సంస్మరణ సభలో టిడిపి నేత వలవల బాబ్జి**

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** రాజకీయాలకు అతీతంగా అందరి అభివృద్ధి కాంక్షించే సంపూర్ణ వ్యక్తిత్వం గల మనిషి, వివాదాలు లేని పాత్రికేయుడు సూరంపూడి వెంకటరమణ అని తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) అన్నారు. దివంగత పాత్రికేయుడు,రంగస్థల కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటరమణ సంస్మరణ సభలో పాల్గొన్న బాబ్జి మాట్లాడుతూ వెంకటరమణ మాస్టారుతో ఒక అరగంట మాట్లాడితే జీవితం గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని,ఆయన అకాల మృతి కళాకారులకు, ఆయన శ్రేయోభిలాషులకు తీరని లోటు అని, ప్రతి సంవత్సరం వెంకటరమణ మాస్టారుని గుర్తు చేసుకునేలా ప్రతి సంవత్సరం ఒక కార్యక్రమం కుటుంబసభ్యులు నిర్వహించాలని దానికి నా సంపూర్ణ సహాయ, సహకారాలు ఉంటాయని బాబ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో బివిఆర్ కళా కేంద్రం అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు, ఆంధ్రప్రదేశ్ టైలర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆకాశం స్వామి,పట్టణ టీడీపీ అధ్యక్షులు పట్నాల రాంపండు, త్యాగరాయ గానసభ అధ్యక్షులు బాపయ్య శర్మ, రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు షేక్ నాగూర్, దివ్యంగ సంఘటన్ అధ్యక్షులు నందూరి రమేష్, ప్రముఖ వైద్యులు నార్ని భవాజీ, వీరన్న మాస్టారు, హారికదా భాగవతారిణి శారద,రమణ కుమారుడు పవన్ సంతోష్, కుమార్తెలు శ్రీవల్లి, మీనా గాయత్రి, బంధువులు,సహచర పాత్రికేయ మిత్రులు సహచర ఉపాధ్యాయులు, సహచర కళా కారులు పాల్గొన్నారు.

## బయన్నగూడెం సొసైటీ అభివృద్ధికి కృషి : అధ్యక్షులు బాల నాగేశ్వరరావు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్** కొయ్యలగూడెం మండలం బయన్నగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన మద్దా బాల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సొసైటీ నుంచి పొందే రుణాలు, ఎరువులు, సబ్సిడీ వంటివి సకాలంలో అందజేస్తూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో ఇచ్చినటువంటి పదవిని బాధ్యతాయుతంగా పనిచేస్తానని అన్నారు.శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. రైతు కుటుంబంలో జన్మించిన నాకు రైతు పడే కష్టాలు తెలిసినని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్నటువంటి సహాయ రుణాలు రైతులకు అందేలా కృషి చేస్తానని సొసైటీ ఎదుగుదలకు పాటు పడతానని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాలం నరేష్ తుమ్మలపల్లి లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి అభివృద్ధి పై ఎమ్మెల్యే రోషన్ కుమార్ సమీక్ష



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలో ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని హాస్పిటల్ సూపర్నెంట్ ,సిబ్బందితో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నెల కాలంలో చేయవలసిన పనులు ఎంతవరకు జరిగాయి. వచ్చే నెల రోజులు ఏం చేయాలి అనేటువంటి విషయాలపైన చర్చలు జరిపి కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు కూటమి ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, కమిటీ సమావేశానికి హాజరవటానికి ముందు హాస్పిటల్‌కి వివిధ సమస్యలతో హాస్పిటల్ కి వచ్చినటువంటి వారిని ఇక్కడ వైద్య చికిత్సలు బాగానే జరుగుతుందా ? ఎలాంటి సమస్య ఉన్నా, తన వద్దకు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.

## ఆశ్రం హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :**తాడేపల్లిగూడెం బిజెపి పట్టణ కార్యదర్శి రొక్కం నాగబుజ్జి ఆధ్వర్యములో ఆశ్రమము హాస్పిటల్ వారి సౌజన్యముతో ఉచిత మెగా వైద్య శిబిరం ఎల్ఎస్‌టి కాలనీ హడ్కో గృహాలు దగ్గర బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భముగా నరిసే సోమేశ్వరరావు మట్లాడ్తూ పేదలకు వైద్యం వారి వద్దకే తీసుకొని వెళ్లి వారికి పూర్తిగా అన్ని పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ తర్వాత వారికి పూర్తిగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆశ్రమము హాస్పిటల్ వారు క్యాన్సర్, హార్ట్, షుగర్ స్త్రీల సమస్యలు అన్ని రకాల పరీక్షలు చేసి మంచి మందులు ఇవ్వడం చాలా గొప్ప ఆలోచన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను, రామగాన సత్యనారాయణ,పాల్గొన్నారు.

# మార్టేరులో తల్లిపాల వారోత్సవం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**మండలంలోని మార్టేరు గ్రామ పంచాయతీ, పెనుమంట్ర ఐసీడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ లక్ష్మి వరాహ నరసింహస్వామి ఆలయం ప్రాంగణంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, మార్టేరు గ్రామంలోని 32 మంది గర్భవతులకు శ్రీమంతాలు కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా, ఆరునెలు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే బిడ్డకు ఇవ్వాలని, తల్లిపాలు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు శ్రీమంతం జరుపుకున్న గర్భవతులందరూ ఆరోగ్యవంతమైన పండంటి బిడ్డలకు జన్మనివ్వాలని దీవించారు.ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి నాయకులు పితాని వెంకట సురేష్, గ్రామ సర్పంచ్ మట్టా కుమారీ రాము, తేతలి రాజా రెడ్డి,తేతలి సోమిరెడ్డి, కోనాల శ్రీనివాస్ రెడ్డి ,కోనాల ఆచారి, సీనియర్ నాయకులు తమనంపూడి శ్రీనివాస రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కర్రి అచ్యుతరామారెడ్డి, అడబాల శ్రీనివాస్, కూటమి నాయకులు, మార్టేరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లిక, సిడిపిఓ ఎ.కృష్ణకుమారి, సూపర్వైజర్ ఎస్ వెంకటలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఆలమూరు గ్రామపంచాయతీ పరిధిలో కోమటి చెరువు గ్రామంలో కోడ్ నెంబర్ 271 కేంద్రం నందు బుధవారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ కార్యకర్త సిర్ర నిర్మల కుమారి సమావేశంలో మాట్లాడుతూ తల్లిపాలే శిశువు ఆరోగ్యానికి ప్రథమ ఔషధం అని, తల్లి పాలల్లో ఉండే పోషకాలు శిశువు ఎదుగుదల, రోగ నిరోధక శక్తి పెంపుకు ఎంతో అవసరమని, తల్లులు తప్పక తమ శిశువులకు తల్లిపాలే ఇవ్వాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని కోరారు, గర్భినీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. వైద్యశాఖసిబ్బంది, స్థానిక మహిళలు.

# గోవులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు





### శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ హెచ్చరిక

**కైకలూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్లపై సంచిరిస్తున్న గోవుల గురించి వాటి వాళ్ల ఎదురుకుంటున్న సమస్యల గురించి మాట్లాడుతు గోమాత అని దేవతలా పూజించే గోవులను అనాధలాగ రోడ్లపై వదిలిపెట్టడం చాలా బాధాకరమన్నారు. రోడ్లపై గోవులు సంచరించటం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా జాతీయ రహదారి పై ట్రాఫిక్ సమస్యతో వాహనం దారులు ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోడ్లపై గోవులు సంచరించటం రాత్రి సమయాల్లో అయితే గోవులు కనిపించకపోవడం ప్రమాదాల బారిన పడి గాయాలు పాలవుతున్నారు. ఇటీవల గోవులు అడ్డుగా రావటం వలన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించారు. అందువలన ఈరోజు రోడ్లపై సంచరించే గోవులను కైకలూరు రైతు బజార్ ఎదురుగా ఉన్న బందెల దొడ్డిలో పెట్టడం జరిగినది. ఎవరైతే గోవుల యజమానులు వున్నారో వారు వచ్చి తమ గోవులను మొదటి తప్పుగా రూ.1000 చెల్లించి ఇంటికి తీసుకువెళ్లాలని అన్నారు. మరొకసారి రోడ్లపై విడిచిపెడితే రెండోసారి గోశాలలకి తరలిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమానికి గోరక్షణ కమిటీ గో మాతలను అనాధగా వదిలేయకూడదు అని ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నాము అని తెలిపారు.

ఈ కమిటీ సభ్యులుగా ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్,వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, సర్పంచ్ నాయుడు, మానవతా సేవ సంస్థ సభ్యులు కొండ్రెడ్డి సత్యనారాయణ ఈ నలుగురు కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుంది అన్నారు. కమిటీతో పాటు పంచాయితీ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,వెటర్నరీ సిబ్బంది అందురు కలిసి ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమ ంలో ఎన్డీఏ కూటమినాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారు లు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు ఎల్లవేళలా బస్సులు కండిషన్లో ఉండేలాగా చూసుకోవాలి:రూరల్ సీఐ రామకృష



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** కాలేజీ బస్సులను నడిపే డ్రైవర్లు ఎల్లవేళలా బస్సులు కండిషన్లో ఉండేలాగా చూసుకోవాలని, కాలేజీ విద్యార్థిని విద్యార్థులను తరలించే సమయాలలో వేగంగా కాకుండా రహదారిని బట్టి ప్రయాణాలను కొనసాగించాలని నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణఅన్నారు.మండల పరిధి గోపాలపురంలో గల ఎన్ ఆర్ ఐ ఇంజీరింగ్ కళాశాల బస్ డ్రైవర్స్‌కు బుధవారం రహదారి ప్రమాదాల నివారణ కొరకు కాలేజీ మరియు స్కూల్ బస్ డ్రైవర్లుకు కౌన్సిలింగ్ నిర్వహించినారు.ఈ సందర్భంగా బస్సు డ్రైవర్లతో సీఐ మాట్లాడుతూ కాలేజీలో చదివే విద్యార్థిని,విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తును మీ చేతుల్లో ఉంచారన్న సంగతిని మరిచిపోవద్దని తెలిపారు.కాలేజీకి సంబంధించిన బస్సులు రోడ్డుపై అడ్డదిడ్డంగా పెట్టకుండా ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా విద్యార్థిని, విద్యార్థులను బస్సులో ఎక్కించుకొని వారి యొక్క గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చాలని,బస్సు డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయాలలో మద్యం సేవించరాదని,అలా సేవించిన ఎడల డ్రైవర్ల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,ఎప్పటి కప్పుడు బస్సు యొక్క స్థితిగతులను గురించి యాజమాన్యాలతో మాట్లాడుతూ అవసరమైనటు వంటి రిపేర్ లను మరియు టైర్లు సురక్షితంగా ఉన్నవి లేనిదే అని ప్రతిరోజు గమనించుకోవలని డ్రైవర్లకు తగిన సూచనలు మరియు సలహాలు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్, పోలీస్ సిబ్బంది ఎన్ ఆర్ ఐ ఇంజీరింగ్ కాలేజీ బస్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహం లభ్యం - బంధువులకు అప్పగింత





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఈ నెల 4వ తేదీ సాయంత్రం, రావి చంద్రవతి (70) అనే వృద్దురాలు తాడేపల్లిగూడెం శివాలయం వద్ద గల కాలువలో పడిపోయి గల్లంతయింది. ఈ ఘటన జరిగిన వెంటనే స్థానిక అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వబడింది. 5వ తేదీ ఉదయం నుంచి అగ్నిమాపక సిబ్బంది పోలీస్ అధికారులు సంయుక్తంగా బోటు సహాయంతో గాలించారు. పడవల సాయంతో విస్తృతంగా గాలింపు చేపట్టినప్పటికీ,ఆమె దేహాన్ని కనుగొనలేకపోయాయి.బుధవారం తెల్లవారు జామున నుండి గాలింపు చర్యలు చేయగా మధ్యాహ్నం 12:40 గంటలకు కరకట్ల వంతెన సమీపంలో కాలువ నుండి రావి చంద్రవతి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని శోభ పంచనామా నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం బంధువులకు అప్పగించినట్లు అగ్నిమాపక అధికారి మురళి కొండ బాబు తెలియజేశారు.

## ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణం

**- వేలేరుపాడు తాహసిల్దార్ సత్యనారాయణను సత్కరించిన జిల్లా కలెక్టర్**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని, శేష జీవితం ఆనందంగా గడపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అన్నారు. బుధవారం సాయంత్రం ఏలూరు కలెక్టరేట్‌లో పదవి విరమణ చేసిన వేలేరుపాడు తాహసిల్దార్ డి.సత్యనారాయణను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సత్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 40 సవంత్సరాల విధినిర్వహణలో అంకిత భావంతో పనిచేసి వేలేరుపాడు మండల తహసిల్దార్‌గా పదవీ విరమణ చేయడం గొప్ప విషయమన్నారు. గోదావరి వరదల సమయంలో వేలేరుపాడు మండల తహసిల్దార్‌గా సత్యనారాయణ సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారివి.విశ్వేశ్వరరావు,జంగారెడ్డిగూడెంఆర్డీఓ యం.వి.రమణ,కలెక్టరేట్ ఏవోనాంచారయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాంగ కార్పొరేషన్‌ను ప్రకటించాలి



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** చేనేతలకు ఉచిత విద్యుత్, చేనేత వస్త్రాలపై జిఎస్టి, త్రిఫ్ట్ ఫండ్ కొఱకు 5 కోట్లు కేటాయింపు ప్రకటిస్తూ ముఖ్య మంత్రి తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాష్ట్ర ప్రతినిధి అల్లాడ సూర్య భాస్కర్ రావు హర్షం తెలిపారు.బుధవారం మార్టేరులో ఆయన మాట్లాడుతూచేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వడం చేనేత పట్లప్రభుత్వ చిత్త శుద్ధికి నిదర్శనం అని ఆయన అన్నారు.

రాష్టంలో దేవాంగ కార్పొ రేషన్‌ను త్వరగా ప్రకటించాలని,చేనేతకు 24వేల రూపాయలు సబ్సిడీ కొనసాగించాలని,పట్టు సబ్సిడీ పథకాన్ని మరలా తీసుకురావాలని కోరారు.సంఘం తరుపున ఆగస్టు 7 వ తేదీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వృత్తి నిపుణులను సత్కరించి, ప్రశంసా పత్రాలు ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. వ్యవసాయం రంగంలో పత్తి, పట్టు,రైతులు బాగుంటే,చేనేత రంగం బాగుంటుందని, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి,ఆరోగ్యంగా,హుందాగా ఉండాలని,దీని ద్వారా చేనేతలకు ఉపాధి దొరకుతుందని అల్లాడ సూర్యభాస్కర్ అన్నారు.

# భారతదేశంపై ఆధారపడుతున్న ప్రపంచ దేశాలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే యువ జనాభా అధికంగా ఉన్న దేశం భారతదేశం. అందువల్లనే ప్రపంచ దేశాలన్నీ మానవనరులకై భారతదేశంపై ఆధారపడుతున్నాయన్నాయని ప్రొఫెసర్ జి.కుప్పురం అన్నారు. స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయంప్రతిపతి కళాశాలలో ఈ నెల 5 ,6 తారీకులలో భారతదేశ పునరుజ్జీవ పరివర్తనకు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు'అనే అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు కెన్యాలోని తుర్కాన విశ్వవిద్యాలయానికి చెందిన అనుబంధ ప్రొఫెసర్ డా.జి.కుప్పురం ముఖ్య వక్తగా ప్రసంగించారు. ఆయన ప్రసంగం ముఖ్యంగా యువతులు, మహిళలు విద్యా ,వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఉపాధి అవకాశాలను ఏ విధంగా పొందవచ్చు అనే విషయంపై సాగింది. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ సిఎస్ఎన్‌రాజు అందుబాటులో లేకపోవడం,తీవ్ర పేదరికం మధ్య ఉన్న సంబంధాన్ని వివరించారు. హైదరాబాదులోని ఐసిఎఫ్ఎఐ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఉపకులపతి ఆచార్య తమ్మా కోటిరెడ్డి స్థిరమైన ఆర్థిక లక్ష్యాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో విద్యాసంస్థల పాత్రను వివరించారు. న్యూఢిల్లీలోని ఐసిఎస్ఎస్ఆర్ మహిళల అభివృద్ధి అధ్యయన కేంద్రం,ప్రొఫెసర్ మణి మేఖలై, స్థిరమైన ఆర్థిక లక్ష్యాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో లింగ సమానత్వం ప్రాధాన్యతను వివరించారు.ఈ అంతర్జాతీయ సదస్సును కళాశాల సోషల్ సైన్సెస్, కామర్స్, సెంటర్ ఫర్ విమెన్ స్టడీస్,ఐక్యు ఏసి వారు సంయుక్తంగా నిర్వహించారు. నిర్వాహకులను కళాశాల సుపీరియర్ అండ్ కరస్పాండెంట్ మదర్ ఎర్నస్టైన్ ఫెర్నాండెస్, ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మేర్సీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీల రాణి,పీజీ డైరెక్టర్ అండ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సిస్టర్ సుశీల, అధ్యాపకులు అభినందించారు.ముగింపు కార్యక్రమంలో హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ కి చెందిన ప్రొఫెసర్ ఎం.ఎల్.వి.ప్రసాద్, కెనడా యూనివర్శిటీ కి చెందిన ఆచార్య బాల నిక్కు ప్రసంగించారు.

# వ్యాఖ్యానాలతో సభలకు నిండుదనం తెచ్చిన సాహితి మూర్తి బందా



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రముఖ రచయిత, వేలాది సాంస్కృతిక కార్యక్రమాల సభలకు వ్యాఖ్యాతగా వ్యవహరించి వారి వ్యాఖ్యానంతో సభలకు నిండుదనం తెచ్చిన వ్యక్తి, హిందూ యువజన సంఘం వైఎంహెచ్ఏ సభ్యులు వి.బందా ఇటీవల ఆకస్మికంగా మృతి చెందినారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని బుధవారం హిందూ యువజన సంఘం వైఎంహెచ్ ఆధ్వర్యంలో వైఎంహెచ్ఏ హాలులో జరిగిన ఉభయ కమిటీలు సమావేశంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. బందా సాహిత్య పరంగా మురళీమాధురి,సాంకేతికపరంగా జూట్ పరిశ్రమపై, చిత్రకళాపరంగా రాజా రవివర్మ చిత్రాలపై ఎన్నో రచనలు చేశారని బందా మృతి ఇటు సాహిత్య లోకానికి అటు ఏలూరుకి తీరని లోటని. ఈ సభలో పాల్గొన్న పలువురు వక్తలు తమ ప్రసంగంలో బందా కీర్తి గురించి మననం చేసుకున్నారు. ఈ సంతాప సబా కార్యక్రమంలో ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ సభలో హిందూ యువజన సంఘం ( వైఎంహెచ్ఏ) మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు గౌరవ అధ్యక్షులు అంబికా రాజా, ఉపాధ్యక్షులు ఎం వివిఎస్ నాగేశ్వరరావు, ఇన్చార్జి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుడిపాటి లలితా శర్మ సహాయ కార్యదర్శి సిహెచ్ సాయి తేజ, కోశాధికారి కానాల బాల వెంకట రమేష్ కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు ఇరదల ముద్దుకృష్ణ ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేశ్వరరావు(ఎల్.వి.అర్.) ప్రధాన కార్యదర్శి మజ్జి సూర్యకాంతరావు, సహాయ కార్యదర్శి కే.బిరావు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఎం.సూర్యనారాయణ యాదవ్ పిలగల కొండలరావు దువ్వి హేమ సుందర్ ,ఎం వి రవీంద్ర మారం హనుమంతరావు కొమ్మన వెంకటరమణ( కొండబాబు) తదితరులు పాల్గొని వారందించిన సాహిత్య సేవలు గురించి ప్రసంగించారు

# తల్లి పాలు బిడ్డకి దివ్య ఔషధం





**- రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ రామాంజనేయులు**
**- గోల్డెన్ అవర్‌లో బిడ్డకి తల్లి ముర్రిపాలు పట్టించాలి**
**- ఇంచార్జ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం,మేజర్‌న్యూస్ :**సాంప్రదాయకంగా వస్తున్న తల్లిపాలు సంస్కృతిని ప్రోత్సహించాలని ఆచరణలో పెట్టాలని భీమవరం శాసనసభ్యులు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు కోరారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా రెండవ పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ హాల్లో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవసభలో జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన ప్రసంగించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రసవించిన గంట లోపల తల్లులు తమ బిడ్డలకు పాలిస్తే రోగ నిరోధక శక్తి బిడ్డలకు అందుతుందన్నారు. ఈ కాలాన్ని గోల్డెన్ అవర్ అంటారన్నారు. నేడు గణాంకాలు చూస్తూ ఉంటే గంటలోపు బిడ్డలకు పాలను 48 శాతం మంది మాత్రమే పట్టించడం జరుగుతుందన్నారు. బిడ్డలు పుట్టిన తరువాత ఆరు నెలల పాటు నిరంతరాయంగా పాలు అందిస్తున్నది 68 శాతం మంది మాత్రమే అన్నారు.డాక్టర్ సుదాలక్ష్మి మాట్లాడుతూ మురిపాలను అందించడం ద్వారా హిమాగ్లోబిన్, పోషకాలు బిడ్డలకు అందుతాయన్నారు. పిల్లలకు నీళ్ల విరోచనాలు ఎక్కువ శాతం అవకుండా ఉంటాయని అలాగే న్యూమోనియా ,డిఫ్తీరియా వంటి వ్యాధులు రాకుండా ఉంటాయని తెలియజేశారు. అలాగే పిల్లలు తెలివితేటలతో చురుకుగా ఉంటారన్నారు. బాలింతలు తల్లిపాలు బిడ్డలకు ఒక రోజుల్లో 8సార్లు కంటే ఎక్కువ ఇవ్వాలన్నారు. ధాత్రి ఆర్గనైజేషన్ కి చెందిన మహేష్,శివ మాధవ్ లు మాట్లాడుతూ భీమవరంలో ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంక్ 837 మంది తల్లులు తమ బిడ్డలకు పాలు ఇవ్వడానికి వినియోగించుకున్నారన్నారు. జిల్లా స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ తల్లులు పిల్లలకు పాలు ఇవ్వడం ద్వారా బరువు పెరగకుండా ఉంటారని అలాగే ఆరోగ్యంగా కూడా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి,తహసిల్దార్ రావి రాం బాబు,కూటమి నాయకులు,స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ సిడిపి ఓలు, సూపర్వైజర్లు, గర్భిణీలు, బాలింతలు,అంగన్ వాడిలు,ఆశాలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి : ఎస్ఐ క్రాంతి కుమార్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** యువత మాదకద్రవ్యాలకు దూరంగాఉండండి బంగారు భవిష్యత్తు పొందండి అంటూ జీలుగుమిల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి.క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం జీలుగుమిల్లిలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు ఫోక్సో చట్టాలపైన మాదకద్రవ్యాలు నిరోధంపైన సైబర్ నేరాల మీద విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఫాదర్ జి.మోజెస్‌కు జన్మదిన శుభాకాంక్షలు




**పెదవేగి,మేజర్‌న్యూస్ :** దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల యందు కరస్పాండెంట్ ,సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ 61వ జన్మదినోత్సవాన్ని కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు కళాశాలలోని టీచింగ్ స్టాఫ్,నా అంటించింది నాన్ టీచింగ్ స్టాప్, విద్యార్థులు ఫాదర్‌కి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. అనంతరం ఏలూరు పరిసర ప్రాంతాల నుంచి వారి సన్నిహితులు ఆయనకి కళాశాలలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ పి.జాకబ్ వారి బృందం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు సాయంత్రం ఆయన సన్నిహితులు ఏలూరు పీఠం పలువురు గురువులచే దివ్య బలిపూజ నిర్వహించారు.

## 8న జిల్లా సమగ్ర అభివృద్ధి పై సిపిఐ ఆధ్వర్యంలో సదస్సు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా సమగ్ర అభివృద్ధి పై సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 8 శుక్రవారం ఏలూరులో సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. బుధవారం స్థానిక స్ఫూర్తి భవనంలో సిపిఐ నాయకులు జిల్లా సదస్సుపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సిపిఐ శత వార్షికోత్సవాలలో భాగంగా,సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 23 నుండి 25 వరకు ఒంగోలులో జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా సమగ్ర అభివృద్ధిపై సదస్సును జరుపుతున్నట్లు కృష్ణ చైతన్య తెలిపారు. జిల్లా కేంద్రం ఏలూరులో ఉన్న రెండు జూట్ మిల్లులు మూతపడిన కారణంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 20వేల మంది ఉపాధిని కోల్పోయారని ఆయన తెలిపారు.సిపిఐ నిర్వహిస్తున్న సదస్సు ఈనెల 8తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆర్ఆర్ పేటలో వున్న సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ప్రారంభమవుతుందని జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తెలిపారు. సదస్సుకు ముఖ్యవక్తగా దారి దీపం మాసపత్రిక సంపాదకులు డి వి వి ఎస్ వర్మ, వక్తలు గా విశ్రాంత తహశీల్దార్ గుబ్బల నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్, కమ్యూజం పత్రిక సంపాదకులు చలసాని వెంకట రామారావు పాల్గొంటున్నారని వెంకటేశ్వర రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, వరక శ్యామల, సిపిఐ నాయకులు పొట్టేలు పెంటయ్య, పి కిషోర్, పాల్గొన్నారు.

# నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేస్తున్నారంటూ బాధ పడిపోతున్న జగన్

**– నాపై అన్యాయంగా రాజద్రోహం కేసు పెట్టి ఎందుకు అరెస్ట్ చేయించారు ?**

**– డీప్యూటీ స్పీకర్ ,శాసన సభ్యులు రఘురామ కృష్ణంరాజు**



**భీమవరం/ఉండి,మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి అన్యాయాలకు వ్యతిరేకంగా నేను పెట్టిన యాప్ పేరే రచ్చబండ అని, మనిషిని జైల్లో పెట్టడం అంటే పరువు తీయడమేనంటున్న జగన్మోహన్ రెడ్డి మరి నాపై అన్యాయంగా రాజ ద్రోహం కేసు పెట్టి ఎందుకు అరెస్ట్ చేయించినట్టు అని డీప్యూటీ స్పీకర్ ,ఉండి శాసన సభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు ప్రశ్నించారు. బుధవారం భీమవరంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడు ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేస్తున్నారంటూ తెగ బాధ పడిపోతున్న జగన్మోహన్ రెడ్డి నేను ఏ రాజ ద్రోహం చేశానని అప్పుడు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఎందుకు అరెస్టు చేయించారు. ఇప్పుడైతే తప్పులు చేసిన వారికి నోటీసులిచ్చి సుప్రీం కోర్టు వరకు వెళ్లే వెసులుబాటు కల్పించి ,అరెస్టు అయిన తరువాత సకల రాజభోగాలు అనుభవించే విధంగా కోర్టు నుంచి ఆర్డర్లు తెచ్చుకునే అవకాశా న్నిస్తున్నారు గత ప్రభుత్వ హయాంలో ఏ నోటీసు ఇవ్వకుండా రాజద్రోహం కేసు పెట్టి చంపేయమని చెప్పి,కాళ్లు వాచిపోయేలా చితక్కొట్టి, చావగొట్టి కొత్త కేసులో అరెస్టు చేయాలని మిలటరీ ఆసుపత్రి చుట్టూ పోలీసు పహార పెట్టిన జగన్మోహన్ రెడ్డిలో ఇప్పుడు ఈ నిర్వేదం ఏమిటి అని ప్రశ్నించారు. ఇది నువ్వు నేర్పిన విద్యే అయినప్పటికీ, కూటమి ప్రభుత్వం నీ అడుగుజాడల్లో నడవడం లేదు. ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే అరెస్టులు చేస్తున్నారన్న జగన్మోహన్ రెడ్డి గతంలో నేను చేసింది కూడా ఆనాటి ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే తప్పులను సరిదిద్దుకొమ్మని చెప్పడమే జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించడం నా బాధ్యతగా భావించి మాట్లాడుతున్నానంతే రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నాను రాజకీయాల గురించి మాట్లాడను కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తోందన్నారు. ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం అవుతుందన్నారు. దయార్ధ హృదయులైన ఉండి నియోజకవర్గ ప్రజల సహకారంతో సాగు, తాగునీటి కొరత తీర్చడంతోపాటు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి. సొంతంగా ఫైబర్ ఆప్టికల్ ఏర్పాటు ద్వారా సీసీ కెమెరాలకు అనుసంధానించి నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నాం ఈ విధానం నేర నియంత్రణలో గేమ్ చేంజర్ కానుంది రాష్ట్రవ్యాప్తంగా ఏడు నుంచి ఎనిమిది వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, రాష్ట్రం క్రైమ్ ఫ్రీ స్టేట్ గా మారనుంది అన్నారు.

– అరెస్టు చేసింది అతి కొద్ది మందిని మాత్రమే –గతంలో మీరు చేసినట్లుగా ఈ ప్రభుత్వం చేస్తే, అసలు ఒక్కరు కూడా బయట ఉండేవారు కాదని రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఎంత మందిని అరెస్టు చేశారని ప్రశ్నించిన ఆయన, అతి కొద్ది మందిని మాత్రమేనని గుర్తు చేశారు. అది కూడా వేళ్ళ మీద లెక్కించేంతమందిని మాత్రమేనని స్పష్టం చేశారు. మద్యం కుంభకోణంలో పీకల్లోతు కూరుకు పోయిన వారిని కూడా జగన్మోహన్ రెడ్డి సమర్థిస్తున్నారన్నారు. నియోజ కవర్గంలో తాను తిరుగుతున్నప్పుడు ప్రతిరోజు రెండు నుంచి,మూడు వందలమందివరకుతనతో ఫోటోలను తీయించుకుం టారని, అందులో కొంతమంది చెడ్డవారు ఉండవచ్చునన్నారు.

అంతమాత్రాన వారి ఫోటోలను మీ పేపర్లో అచ్చు వేసి ఇతరులను తప్పు పట్టే కథనాలను రాయడం దుర్మార్గమని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో నన్ను ఏ రకంగా హింసించారో మీడియా ముఖంగా మాజీ ముఖ్యమంత్రికి మరోసారి గుర్తుచేయాలని తాను మీడియా ప్రతినిధులతో మాట్లాడుతు న్నట్టుగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి పశ్చాత్తాప భావంతో తప్పును ఒప్పుకుంటే ప్రజలు ఏమైనా క్షమిస్తారేమో నని రఘు రామ కృష్ణంరాజు అన్నారు. గతంలో చేయాల్సిందంతా చేసి ఇప్పుడు నంగనాచి కబుర్లు చెబితే ప్రజలు క్షమించరని హెచ్చరించారు.

# కేంద్రం దృష్టికి నూజివీడు రింగ్ రోడ్డు,పొగాకు,పామాయిల్ రైతుల సమస్యలు





కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ,పియూష్ గోయల్ తో ఎంపీ మహేష్ భేటీ

దిల్లీ/ఏలూరు,మేజర్ న్యూస్ : కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. నూజివీడు పట్టణ ప్రజల కోరికమేరకు రింగ్ రోడ్డును త్వరగా మంజూరు చేయవలసిందిగా కేంద్ర మంత్రిని కోరినట్లు ఎంపి తెలిపారు.కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే కేంద్ర కేబినెట్ అనుమతి తీసుకుని నూజివీడుకు రింగ్ రోడ్డును ప్రకటించే అవకాశం ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.అదే విధంగా కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్‌ని వారి కార్యాలయంలో ఎంపి పుట్టా మహేష్ కుమార్ కలిసి,వర్జీనియా పొగాకు,పామాయిల్ రైతుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సీలింగ్ తొలగించి,రైతుల వద్ద ఉన్న అదనపు పొగాకును కూడా విక్రయించడానికి అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరడం జరిగింది. ఇటీవల పామాయిల్ దిగుమతులపై సుంకం తగ్గించడం వలన రైతులు నష్టపోతున్న పరిస్థితులను కూడా కేంద్రమంత్రి పియూష్ గోయల్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సమస్యలను సావధానంగా విన్న కేంద్ర వాణిజ్య మంత్రి అతి తక్కువ పెనాల్టీతో అనుమతి ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# రహదారి ప్రమాదాల నివారణకు కాలేజీ,స్కూల్ బస్ డ్రైవర్లుకు కౌన్సిలింగ్



నూజివీడు,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్,నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్ ఆదేశాలపై నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ,ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ వారి సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి ఎన్ఆర్ఐ ఇంజీరింగ్ కాలేజీ బస్ డ్రైవర్స్‌కు రహదారి ప్రమాదాల నివారణ కొరకు కాలేజీ,స్కూల్ బస్ డ్రైవర్లు కు కౌన్సిలింగ్ నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సు డ్రైవర్లతో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ కాలేజీ బస్సులను నడిపే డ్రైవర్లు ఎల్లవేళలా కండిషన్లో ఉండేలాగా చూసుకోవాలని కాలేజీ విద్యార్థిని విద్యార్థులను తరలించే సమయాలలో వేగంగా కాకుండా రహదారిని బట్టి ప్రయాణాలను కొనసాగించాలని,కాలేజీలో చదివే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తును మీ చేతుల్లో ఉంచారు. ఆ సంగతిని మరిచిపోవద్దని, కాలేజీకి సంబంధించిన బస్సులు రోడ్డుపై అడ్డదిడ్డంగా పెట్టకుండా ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా విద్యార్థిని విద్యార్థులను బస్సులో ఎక్కించుకొని వారి గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చాలని,బస్సు డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయాలలో మద్యం సేవించరాదని అలా సేవించిన ఎడల డ్రైవర్ల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, కాలేజీ యాజమాన్యం వారు కూడా బస్సులను నడిపే డ్రైవర్ల స్థితిగతులను గమనిస్తూ ఉండాలని మద్యం సేవించి ఉన్నారా లేదా అనే విషయాలపై తరచూ తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్, పోలీస్ సిబ్బంది, ఎన్ఆర్ఐ ఇంజీరింగ్ కాలేజీ బస్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## చిన్నపాటి విభేదాలతో యువతి ఆత్మహత్య



**మండవల్లి,మేజర్ న్యూస్ :** భార్యాభర్తల మధ్య చిన్నపాటి విభేదాలతో మనస్థాపం చెందిన భార్య విషం తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మండవల్లి మండలం ప్రత్తిపాడు గ్రామ ంలో చోటుచేసుకుంది. మృతురాలు ప్యారా సుధారాణి (35)గా గుర్తి ంచారు. ఈ ఘటనపై అనుమాన స్పద కేసుగా నమోదు చేసి పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని ఏలూరు సర్వేన ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచారు.

## మెగా మార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు







**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలో నూతనంగా నిర్మితమైన మెగా మార్ట్ వ్యాపార సముదాయాన్ని శాసనసభ్యులు చిర్రి బాలరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామీణ యువకుడు ఉద్యోగావ కాశాల కోసం ఎదురు చూడకుండా, వ్యాపార రంగంలో అడుగుపెట్టి ఎదగాలన్నారు. పట్టణాలు, గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చిన్న,పెద్ద వ్యాపారాలు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయన్నారు. ఈ మెగా మార్ట్ వల్ల స్థానికంగా యువతకు ఉద్యోగావకాశాలు కలుగుతాయని, ప్రజలకు నాణ్యమైన వస్తువులు సరసమైన ధరల్లో అందుబాటులో ఉంటాయి అని పేర్కొన్నారు. ఈ మెగా మార్ట్ లో నిత్యావసరాలు, కిరాణా, గృహోపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, దుస్తులు తదితర విభాగాలు ఏర్పాటు చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు. వినియోగదారులకు సరసమైన ధరలు, మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

## దుకాణం అడ్డుగా ఉందనే వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య



**నల్లజర్ల/ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా జీవనోపాధి పొందుతూ ఉన్న, తాను ఏర్పాటు చేసుకున్న తమ చిన్న దుకాణం, పక్క దుకాణాలకు అడ్డుగా ఉందని నెపంతో తన దుకాణాన్ని అడ్డు తొలగించాలని, ప్రక్కన ఉన్న దుకాణదారులు కొందరు తనను వేధింపులకు గురి చేస్తున్నారని, అందులో గ్రామ సచివాలయ సిబ్బంది కూడా ఉన్నారని తనకు ఇక ఆత్మహత్య శరణ్యమని భావించిన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మృతుని వదిన తెలిపిన వివరాల ప్రకారం దూబచర్ల ప్రాంతానికి చెందిన దొబ్బిడి పెద్దిరాజు (42) స్థానికంగా డైట్ కళాశాల రోడ్లో కొబ్బరి బోండాలు చెరుకు రసం చిల్లర కొట్టును నిర్వహిస్తూ జీవిస్తున్నాడు కొత్తగా ఇతను దుకాణం పక్కనే ఏర్పాటుచేసిన కాంప్లెక్స్ నిర్వాహకులు ఇతని దుకాణం తమకు అడ్డు వస్తుందని రకరకాల ఇబ్బందులు పెడుతున్నారని దానికి సచివాలయ సిబ్బంది కూడా సహాయ సహకారాలు అందిస్తున్నారు అని మనస్థాపం చెందాడు. గత నెల 30వ తేదీన పురుగుల మందు తాగే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు మెరుగైన చికిత్స కోసం అతన్ని ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతను బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు.